హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ఎల్‌పీ సమావేశానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యే, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు తరలివెళ్లారు.

విగ్రహాల ఆవిష్కరణకు చొరవ తీసుకోవాలి

దీక్షలో సంఘీభావం తెలుపుతున్న దేవేందర్‌రెడ్డి, మండల నాయకులు

తిమ్మాపూర్, మార్చి11: తిమ్మాపూర్ మండల కేంద్రంలో రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన మహనీయుల విగ్రహాల ముసుగులను తొలగించి ఆవిష్కరణ చేసేలా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేసారు. అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాల ముసుగులను తొలగించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలతో ఏర్పడిన జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష మంగళవారం నాటికి రెండో రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. నాటి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఒక సంకల్పంతో ఏర్పాటు చేసిన మహనీయుల విగ్రహాలను ఆవిష్కరణ చేయకుండా ఒక ఉన్నతాధికారి అడ్డుకోవడం వల్లే ఈ సమస్యకు పరిష్కారం దొరకడం లేదన్నారు. నుస్తులాపూర్ సొసైటీ చైర్మన్ గుజ్జుల రవీందర్‌రెడ్డి, నాయకులు బోయిని కొమురయ్య, మాతంగి లక్ష్మణ్, కనకం రాములు, పొన్నం అనిల్, పాశం అశోక్‌రెడ్డి, గుజ్జుల ప్రణీత్‌రెడ్డి, చింతం శ్రీనివాస్, గొట్టిముక్కల తిరుపతిరెడ్డి, బూట్ల శ్రీనివాస్ శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు. ఇక్కడ జేఏసీ కన్వీనర్లు దుంద్ర రాజయ్య, మాతంగి శంకర్, సుగుర్తి జగదీశ్వరాచారి, వంతడుపుల సంపత్, అంబాల సతీష్, సీనియర్ నాయకులు సముద్రాల లక్ష్మణ్, పార్నంది జలపతి, ఉప్పులేటి రాజు,తాటిపెల్లి సంపత్, కొయ్యడ మురళి, గాజ సాగర్, అలువాల కూమార్, కామెర వెంకటేశ్, మాతంగి రాజమల్లు, కొమ్ము సంపత్, గొల్లపెల్లి మల్లేశంగౌడ్, మేకల మహేశ్, తిరుపతి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

ముకరంపుర, మార్చి 11: కరీంనగర్ మండలం ముగ్దుంపూర్ లోని 33/11కేవీ సబ్ స్టేషన్‌లో బుధవారం విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించనున్నట్లు విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్‌పర్సన్ ఎన్వీ వేణుగోపాలచారి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ వినియోగదారులు వారి సమస్యలపై రాతపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

13న యూడీఐడీ కార్డులపై అవగాహన

కలెక్టరేట్, మార్చి 11: దివ్యాంగులకు అందజేస్తున్న యూనిక్ డిజెబిలిటీ ఐడెంటిటీ కార్డులపై ఈ నెల 13న అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమాధికారి కే సబితకుమారి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డీఆర్‌డీవో, ప్రభుత్వ దవాఖాన, డీఎంహెచ్‌వోల సంయుక్త ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం ఉదయం 11గంటలకు ప్రారంభమయ్యే సదస్సులో దివ్యాంగులు విధిగా పాల్గొనాలని సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

*Ullendula Swetha, W/o Ullendula Ashok (Old name) H.No. 1-39/3 V/o Ayyorupally Vemulawada mandal, Rajanna Siricilla Dist., TS. my was changed to Challuri Swetha w/o Ullendula Ashok (New Name) for all purpose.

NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైనుకి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

GST 5% వర్తించును

Cell: 9182 777 571

9182 777 189

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

- కలెక్టర్ పమేలా సత్పతి
- ఆరోగ్య మహిళా కార్యక్రమానికి హాజరు

కొత్తపల్లి: టగ్ ఆఫ్ వార్ పోటీల్లో పాల్గొన్న కలెక్టర్ పమేలా సత్పతి

విద్యానగర్, మార్చి 11: ఇంటి పనులతోపాటు ఉద్యోగ బాధ్యతల్లోనూ కీలకపాత్ర పోషిస్తున్న మహిళా ఉద్యోగులు తమ ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని టీఎన్‌జీవో భవన్‌లో మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వహించారు. ఈ క్యాంపును కలెక్టర్ ప్రారంభించి, మాట్లాడారు. మహిళలు కుటుంబ పనులతోపాటు ఉద్యోగ జీవితంలో తీరిక లేకుండా ఉంటారన్నారు. కచ్చితంగా ఆరు నెలలకోసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జిల్లా యంత్రాంగం తరపున అన్ని ప్రభుత్వ దవాఖానలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్, మహిళా ఉద్యోగులు పలు రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఇక కడ టీజీవో అధ్యక్ష, కార్యదర్శులు కాళీ చరణ్, రవీందర్‌రెడ్డి, టీఎన్జీవో అధ్యక్ష, కార్యదర్శులు దారం శ్రీనివాస్‌రెడ్డి, సంగెమ్ లక్ష్మణరావు, డీడబ్ల్యూవో సబిత పాల్గొన్నారు.

వికసిత పోస్టర్ ఆవిష్కరణ

కమాన్‌చౌరస్తా, మార్చి 11: యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ పోర్టల్ ద్వారా యూత్ పార్లమెంట్ పోస్టర్‌ను కలెక్టర్ పమేలా సత్పతి, వికసిత్ భారత్ మోడల్ జిల్లా చైర్మన్ ఆచార్య కలువకుంట రామకృష్ణ, నెహ్రూ యువ కేంద్రం జిల్లా యూత్ ఆఫీసర్ రాంబాబు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యువత 'వన్ ఎలక్షన్ వన్ నేషన్' అనే అంశంపై మైభారత్ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని, ఒక నిమిషం వీడియో అప్‌లోడ్ చేయాలన్నారు. దేశభక్తి, రాజ్యాంగ విలువలపై యువత దృష్టిని కేంద్రీకరించాలన్నారు. ఈ నెల 16లోగా యువత రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పాల్గొని జాతీయ స్థాయిలో కరీంనగర్ జిల్లాకు మంచి గుర్తింపు తేవాలని సూచించారు. ఇక్కడ ఎస్సారార్ ప్రభుత్వ కళాశాల ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ అర్జున్, డాక్టర్ రాజేశం, ఎలిజబెత్ రాణి , డాక్టర్ పీ తిరుపతి, డాక్టర్ రాపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

కొత్తపల్లి, మార్చి 11: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మంగళవారం టీఎన్జీవో ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోల సంఘ భవనంలో జరిగిన ఈ కార్యక్రమానికి కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మహిళలకు ఆటలపోటీలు, వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం కలెక్టర్ మాట్లాడారు. మహిళలకు డాడ్జ్ బాల్, స్కిప్పింగ్, టగ్ ఆఫ్ వార్, త్రోబాల్, బెలూన్ పోటీలు నిర్వహించారు. విజేతలకు కలెక్టర్, జిల్లా న్యాయమూర్తి ప్రతిమ చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఇక్కడ టీఎన్జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దారం శ్రీనివాస్‌రెడ్డి, సంగేం లక్ష్మణ్ రావు, టీజీవో సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్, కార్యదర్శి డాక్టర్ యెడ్ల అరవింద్‌రెడ్డి సంఘ నాయకులు నాగుల నరసింహస్వామి, గూడ ప్రభాకర్‌రెడ్డి, సర్దార్ హర్మీందర్‌సింగ్, హరికృష్ణ, ఒంటెల రవీందర్‌రెడ్డి, మారుపాక రాజేష్ భరద్వాజ్, వెలిచాల సుమంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి కలెక్టర్ అభినందన

గంగాధర, మార్చి 11: ఇంటర్నేషనల్ షావలి ఇన్ కుంగ్‌ఫూ ఆధ్వర్యంలో పెద్దపల్లిలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ఒద్యారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని తపస్విని అండర్-14 విభాగంలో బంగారు పతకం సాధించింది. మంగళవారం కలెక్టరేట్‌లో విద్యార్థిని తపస్వినిని కలెక్టర్ పమేలా సత్పతి అభినందించారు. ఇక్కడ ఎంఈవో ప్రభాకర్‌రావు, హెచ్ఎం శ్రీవేణి, విజ యలక్ష్మి, తదితరులు ఉన్నారు.

గురుకులాల్లో సమస్యల్లేకుండా చూడాలి

తిమ్మాపూర్, మార్చి 11: గురుకులాల్లో విద్యార్థులకు ఎలాంటి సమస్యల్లేకుండా చూసుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరేళ్ల శారద అధికారులకు సూచించారు. మంగళవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. దాదాపు మూడు గంటలపాటు పాఠశాలలోనే గడిపారు. ముందుగా కిచెన్‌రూమ్‌ను పరిశీలించారు. ప్రతి తరగతికి వెళ్లి బాలికల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. పాఠశాలలో ఎక్కువ మంది విద్యార్థులు ఉండడంతో డైనింగ్‌హాల్ కొంచెం ఇబ్బందిగా ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. కిచెన్‌లో సరిగ్గా మెయింటెనెన్స్ లేదన్నారు. ప్రభుత్వ నుంచి సదుపాయాలు అందడం లేదా? లేక ఇక్కడ అధికారుల లోపమా? అని తెలుసుకోవడం కోసమే ఆకస్మికంగా సందర్శించినట్లు తెలిపారు. తర్వాత పాఠశాల సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఎస్‌యూలో వర్క్‌షాప్

కమాన్‌చౌరస్తా, మార్చి 11: కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయ సైన్స్ కళాశాలలోని రసాయన శాస్త్ర విభాగంలో డిగ్రీ స్థాయిలో రసాయన శాస్త్ర సబ్జెక్టు బోధించే ఫ్యాకల్టీకి 'రీఇన్వోర్స్ నాలెడ్జ్ ఆఫ్ ప్రాక్టికల్ ప్రొసీజర్స్ ఇన్ కెమిస్ట్రీ' అనే అంశంపై ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఉమేశ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇలాంటి వర్క్‌షాప్స్‌ను వినియోగించుకొని రసాయన శాస్త్ర బోధనలు మెరుగు పరుచుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఓయూ ప్రొఫెసర్ పీ వీరసోమయ్య, డాక్టర్ కోటేశ్ రసాయన శాస్త్రంలోని మెలకువలను వివరించారు. ఇక్కడ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయంతి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జాస్తి రవికుమార్, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ సురేశ్, కన్వీనర్ డాక్టర్ సరసిజ, కో కన్వీనర్ డాక్టర్ నమ్రత, తదితరులు పాల్గొన్నారు.

పన్నులు చెల్లించండి

కార్పొరేషన్, మార్చి 11: నగరంలోని ప్రజలు తమ ఆస్తిపన్నులు, ట్రేడ్ లైసెన్స్, నల్లా పన్నులను చెల్లించి నగరపాలక సంస్థ అభివృద్ధికి సహకరించాలని నగర డిప్యూటీ కమిషనర్ స్వరూపరాణి పిలుపునిచ్చారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం డిప్యూటీ కమిషనర్‌కు నగరపాలక సంస్థ కాంట్రాక్టర్ల సంఘం కన్వీనర్ దుగ్గు మహేందర్ రాకేశ్ నుంచి తమ ఆస్తి పన్నులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ నెలతో ఆర్థిక సంవత్సరం గడువు ముగుస్తున్నందున ప్రజలు పన్నులు చెల్లించాలన్నారు. గడువు ముగిసిన వారు రెన్యువల్ చేసుకోవాలన్నారు. మొండిబకాయిదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి

మాట్లాడుతున్న ప్రసన్న హరికృష్ణ

కార్పొరేషన్, మార్చి 11: రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయిస్తూ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థి డాక్టర్ ప్రసన్న హరికృష్ణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన కరీంనగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశ సగటు బడ్జెట్ నిధులు విద్యారంగానికి 14.7శాతం కేటాయిస్తుంటే.. మన రాష్ట్రంలో కేవలం 7.75 కేటాయించి ఎన్నికల హామీలను ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా విద్యారంగానికి ఈ బడ్జెట్‌లో 15శాతం నిధులు కేటాయించాలని, విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.

రైతులకు అవగాహన

చొప్పదండి, మార్చి11: మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. వరి పంటలో పొట్ట దశలో ఎరువుల యాజమాన్యం, కీటకాల వ్యాప్తిపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.

స్కానింగ్ సెంటర్ల తనిఖీ

విద్యానగర్, మార్చి 11: జిల్లాలో స్కానింగ్ కేంద్రాలు, ఫర్టిలిటీ సెంటర్లను స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మంగళవారం డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ తనిఖీ చేశారు. స్కానింగ్ సెంటర్లను పరిశీలించి ఓపి రిజిస్టర్లు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, వైద్యుల అర్హతలను పరిశీలించారు. లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట వైద్యులు ఉమశ్రీ, సనజవేరియా, సఖీ కన్సల్టెంట్ లక్ష్మి, తదితరులు ఉన్నారు.

సీఎం క్షమాపణ చెప్పాలి

విద్యానగర్, మార్చి 11: సీఎం రేవంత్‌రెడ్డి పద్మశాలీ కులస్తులకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని పద్మశాలీ రాష్ట్ర నాయకుడు అడిచర్ల రాజు డిమాండ్ చేశారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన అఖిలభారత పద్మశాలీ సంఘం మహాసభలో పద్మశాలీలను అవమానపరిచే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి చేనేత మగ్గంపై కాళ్లకు షూ వేసుకొని కూర్చొని పద్మశాలీల మనోభావాలను దెబ్బతీశారన్నారు. దీనికి నిరసనగా జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద చేనేత మగ్గాన్ని పసుపు నీళ్లతో శుద్ధిచేసి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో కరీంనగర్ పట్టణ పద్మశాలీ సంఘ ప్రధాన కార్యదర్శి వంగర ఆంజనేయులు, కోశాధికారి గజవెల్లి కనకయ్య, ఉపాధ్యక్షులు తేళ్ల చంద్రశేఖర్ ఎలిగేటి శ్రీనివాస్, దుబాల శ్రీనివాస్, గుంజేంటి శివకుమార్, ఘర్దస్ సతీశ్, రాష్ట్ర నాయకుడు అడిచెర్ల శ్రీనివాస్, మాసం గణేశ్, ఏలిగేటి శ్రీనివాస్ కమలాకర్, మామడాల ప్రభాకర్, సొల్లేటి సుభాష్, దుస సుధాకర్, కొండ రాజు, రాజేశం, చామనపల్లి పద్మశాలీ సంఘం కార్యదర్శి దుడం శ్రీనివాస్ పాల్గొన్నారు.

వేర్వేరు చోట్ల ముగ్గురి ఆత్మహత్య

సైదాపూర్/మానకొండూర్ రూరల్, మార్చి11: జిల్లాలో వేర్వేరుచోట్ల ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సైదాపూర్ మండలం ఆకునూర్ భూషణగట్ల వద్ద బండోజు నర్సింహాచారి(53) హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ గ్రామానికి చెందిన బండోజు నర్సింహాచారి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. నర్సింహాచారి అల్లుడు ఓంప్రకాశ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తిరుపతి తెలిపారు. అలాగే సైదాపూర్ మండలం వెంకటేశ్వర్లపల్లికి చెందిన బొడిగ కర్ణాకర్(38) ఈ నెల 9న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా, వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. కర్ణాకర్ తండ్రి రాములు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తిరుపతి తెలిపారు. అదే విధంగా మానకొండూర్ మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన పోలం అంజయ్య (53) కొంత కాలంగా మానసిక పరిస్థితి సరిగాలేక, జీవితంపై విరక్తిచెంది సోమవారం రాత్రి కుటుంబసభ్యులు నిద్రపోయిన తర్వాత ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు మానకొండూర్ సీఐ లక్ష్మీనారాయణ తెలిపారు.

డిజిటల్ సేవలపై అవగాహన

చిగురుమామిడి, మార్చి 11: ఇందుర్తిలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో డిజిటల్ లావాదేవీలపై ఆర్ఎం బాలనాగు మంగళవారం అవగాహన కల్పించారు. ఇక్కడ ఎస్ఎంబీ వీవీ కృష్ణ, బ్రాంచ్ మేనేజర్ అతుల్ కుమార్, జీపీ కార్యదర్శి సుమంత్ ఉన్నారు.

అధిక లోడ్ రవాణాకు చెక్

కరీంనగర్ రూరల్, మార్చి 11: కరీంనగర్ బైపాస్ బొమ్మకల్ వద్ద ఇసుక, బుడిద లారీలో అధిక లోడ్ రవాణాకు రవాణాశాఖ అధికారులు చెక్‌పెట్టారు. బొమ్మకల్ స్టేజీ వద్ద రవాణా శాఖ అధ్వర్యంలో ప్రత్యేక చెక్ పోస్టు ఏర్పాటు చేసి కాళేశ్వరం, మేడిగడ్డ, గోదావరిఖని వైపు నుంచి ఇసుక, బూడిద రవాణా చేస్తున్న లారీలను వెహికిల్ ఇన్‌స్పెక్టర్ రామారావు, శంకర్‌లతోపాటు నలుగురు జవాన్లు తనిఖీ చేస్తున్నారు.

కాంగ్రెస్ నేతలు భాషతీరు మార్చుకోవాలి

- మాజీ జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్

మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్

మానకొండూర్, మార్చి 11: కాంగ్రెస్ నాయకులు తమ భాషతీరు మార్చుకోవాలని మాజీ జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్ హితువు పలికారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నియోజకవర్గంలోని సహకార సంఘాల్లో చేస్తున్న రాజకీయాలు మానుకోవాలని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఇటీవల మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రెస్‌మీట్‌లో వెల్లడించగా, ఈ విషయంపై ఎమ్మెల్యే కవ్వంపల్లి సమాధానం చెప్పలేక ముఖం చాటేశాడన్నారు. కొంతమంది మండల కాంగ్రెస్ నాయకులు వారి స్థాయిని మరిచి మాజీ ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తున్నారని, ఈ పద్ధతి మార్చుకోకపోతే తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 13నెలల్లో సహకార సంఘాలు పూర్తిగా నీర్వీర్యం అయ్యాయని ఆరోపించారు. నియోజకవర్గంలో ఇసుక క్వారీ, మట్టి దందా, ఫ్లైయాష్ మాఫియా, భూదందాలన్నీ వాళ్ల కనుసన్నల్లోనే నడుస్తున్నాయని తెలిపారు. కమీషన్ల మీద ఉన్న ప్రేమ నియోజకవర్గ అభివృద్ధి, రైతులపై లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గాన్ని ఎన్ని నిధులు తీసుకువచ్చారో చెప్పే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఎంతమందికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులు, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. సమావేశంలో బీసీ/ఎస్సీ నియోజకవర్గ కన్వీనర్ గుర్రం కిరణ్ గౌడ్, నాయకులు ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, రాచకట్ల వెంకటస్వామి, శాతరాజు యాదగిరి, దండబోయిన శేఖర్, నెల్లి మురళి, గడ్డం సంపత్, ఇస్కుల్ల అంజయ్య, పురం అనిల్, సందీప్, బొల్లం అనిల్, తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

తిమ్మాపూర్ రూరల్/విద్యానగర్, మార్చి11: కేశవపట్నం గ్రామానికి చెందిన తిరుపతి ఇటీవల మృతిచెందాడు. ఈ క్రమంలో కరీంనగర్ గాయత్రీ బ్యాంకు ద్వారా అందించిన లక్ష రూపాయల బీమా చెక్కును మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో అతడి భార్య వెంకటలక్ష్మికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అందజేశారు. ఇక్కడ బ్యాంక్ కరీంనగర్ బ్రాంచ్ మేనేజర్ గొట్టె అశోక్, సీనియర్ ఆఫీసర్ వేముల విష్ణువర్ధన్, జూనియర్ ఆఫీసర్ ఉల్లంగుల అనిల్, బ్యాంకు అడ్వకేట్ ప్రవీణ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, ఉన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

కార్పొరేషన్/కలెక్టరేట్, మార్చి 11: గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు నాణ్యమైన భోజనం అందించాలని సుడా చైర్మన్ కొమటిరెడ్డి నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని కార్బనగడ్డ, శర్మనగర్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే బలహీనవర్గాల సంక్షేమ గురుకుల పాఠశాల జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ముందుగా వంటశాలలోని సరుకులను పరిశీలించారు. ఇక్కడ నాయకులు మెండి చంద్రశేఖర్, మిరాజ్, కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్‌నాయక్, కుర్ర పోచయ్య, పెద్దిగారి తిరుపతి, కొట్టె ప్రభాకర్, కీర్తి కుమార్, అష్రఫ్ ఖురేషి, రాజ్‌కుమార్ ఉన్నారు.

మూడు రోజుల పాటు ఫ్లెక్సీ షాపులు బంద్

చొప్పదండి/విద్యానగర్, మార్చి11: జీఎస్టీ పెంపు ధరలు, ముడి సరుకులు, ట్రాన్స్‌ఫోర్ట్ ధరల పెంపును నిరసిస్తూ జిల్లాలో ఈ నెల 12నుంచి 14వరకు మూడు రోజులపాటు ఫ్లెక్సీ దుకాణాలు బంద్ ఉంటాయని జిల్లా ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియన్ సంయుక్త కార్యదర్శి మహ్మద్ అనీఫ్ పేర్కొన్నారు. బంద్‌కు సంబంధించిన గోడప్రతులను అసోసియేషన్ సభ్యులు మంగళవారం ఆవిష్కరించారు. తమ ఆర్థిక పరిస్థితులు, ఇబ్బందులకు వినియోగదారులకు తెలియజేసేందుకే బంద్ నిర్వహిస్తున్నామని అనీఫ్ తెలిపారు. ఇక్కడ అసోసియేషన్ సభ్యులు హఫీజ్, కిశోర్, రాయుడు, తదితరులు ఉన్నారు.

రిపోర్టర్లతో పాటు మరొకరిపై కేసు

తిమ్మాపూర్, మార్చి 11: కాంట్రాక్టు మహిళా ఉద్యోగిపై అసభ్య వ్యవహారానికి కారణమైన వ్యక్తితో పాటు ఆరుగురు పాత్రికేయులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 28న తనపై మాదాపూర్‌కు చెందిన సంపత్ ఉదయ్ కుమార్ అసభ్యంగా వ్యవహరించాడని, మండలానికి చెందిన పాత్రికేయులు పాశం ఎల్లయ్య, బూర తిరుపతి, సంతోష్, ముడికే రమేశ్, ఓరుగంటి సంపత్, గుడాల శ్రీనివాస్ పోద్బలంతో వేధింపుల గురి చేస్తున్నాడని.. వారందరితో తనకు, తన కుటుంబానికి ప్రాణహాని ఉందటూ సదరు మహిళా ఉద్యోగి మంగళవారం ఠాణాలో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

గ్రూప్-2లో నిఖిల్‌రెడ్డికి 70వ ర్యాంక్

నిఖిల్‌రెడ్డి

కొత్తపల్లి, మార్చి 11: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మంగళవారం వెల్లడించిన గ్రూప్-2 మెరిట్ లిస్టులో హుజూరాబాద్‌కు చెందిన సంతపురి నిఖిల్‌రెడ్డి రాష్ట్రంలోనే 70వ ర్యాంకు (హాల్ టికెట్ నం.70 2281826033) సాధించాడు. సైదాపూర్ మండలం ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు సంతపురి నాగిరెడ్డి, జ్యోతి దంపతుల కుమారుడైన నిఖిల్‌రెడ్డి ప్రస్తుతం కరీంనగర్ జిల్లా ట్రెజరీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. తొలుత గ్రూప్ -4లో, పోలీస్‌శాఖలో, రెండోసారి గ్రూప్-4లో ట్రెజరీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికై కరీంనగర్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. మంగళవారం విడుదలైన గ్రూప్-2 ఫలితాల్లో 398.423 మార్కులతో రాష్ట్రంలోనే 70 ర్యాంకు సాధించాడు. నిఖిల్‌రెడ్డిని సోదరి నిఖిల, ఉపాధ్యాయులు బొద్దిరెడ్డి దయాకర్‌రెడ్డి, మహ్మద్ కరీం, పులి అశోక్‌రెడ్డి, తదితరులు అభినందించారు.

పెండింగ్ కేసులపై సీపీ సమీక్ష

జడ్జికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీపీ గౌష్ ఆలం

కరీంనగర్, మార్చి 11(నమస్తే తెలంగాణ): కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని టౌన్ డివిజన్ ఏసీపీ కార్యాలయాన్ని మంగళవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సందర్శించారు. కార్యాలయంలో గల పెండింగ్ కేసులపై సమీక్షించారు